క్లుప్తంగా

ఉగాది పురస్కారానికి వర్ని కళాకారుడి ఎంపిక


బల్ వీర్

వర్ని: ఉగాది పురస్కారానికి వర్ని చిత్రకళాకారుడు బల్ వీర్ ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయిలో చిత్ర కళా రంగంలో విశేష కృషి, ప్రతిభను గుర్తించి ఎంపిక చేశారు. ఏప్రిల్ 2న హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ మానస ఆర్ట్స్ థియేటర్ వారు ఉగాది పురస్కారంతోపాటు సన్మానాన్ని నిర్వహించనున్నట్లు ఎంపికైన బల్ వీర్ తెలిపారు.

అభిప్రాయ సేకరణ



రుద్రూర్: స్థానిక బస్టాండ్‌లో సోమవారం ఆర్టీసీ సిబ్బంది ప్ర యాణికుల నుంచి అభిప్రాయాలు సేకరించా రు. ఆర్టీసీ బస్సులు సమయానికి వస్తున్నాయా..సరిపడా బస్సులు తిరుగుతున్నాయా...అని ప్రయాణికులను ప్రశ్నించి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ వివరాలను వెంటనే ఆన్‌లైన్ ద్వారా అధికారులకు పంపించారు. బోధన్ డీఎం ఆదేశాల మేరకు ఆర్టీసీ సేవలపై అభిప్రాయాలను సేకరిస్తున్నట్టు చెప్పారు. డిపో క్లర్క్ బి.శంకర్, సాయేందర్, కంట్రోలర్ మధుకర్ ఉన్నారు.

జై బాపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



మోర్తాడ్: బాల్కొండ నియోజకవర్గంలో ఈ నెల 2 నుంచి ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పర్యవేక్షణలో జరగబోయే జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ప్రజానిలయంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పిలుపు మేరకు గ్రామ గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అండగా ఉండాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వేల్పూర్: అమీనాపూర్‌లో రూ.5 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ నేతలు సోమవారం ప్రారంభించారు. వేల్పూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, అమీనాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేంపల్లి ఇంద్రాగౌడ్, లింబాగౌడ్, నవీన్, కిరణ్‌గౌడ్, ఎల్కపల్లి మహేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలకు నందీశ్వర మహారాజ్ ఆధ్వర్యంలో పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బి.సుమన్, పీసీ గంగారెడ్డి, కొడిగెల మల్లయ్య, కొంతం మురళి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈద్ ఉల్ ఫితర్

బోధన్, ఆర్మూర్, బాల్కొండ, బాన్సువాడ నియోజకవర్గాల్లో సోమవారం ఈద్ ఉల్ ఫితర్(రంజాన్) వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ముస్లింలు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు చోట్ల ప్రత్యేకంగా తయారు చేసిన సేమియాను పంపిణీ చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ముస్లింలను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పండుగలు సోదరభావాన్ని పెంచుతాయని వారు అన్నారు. – సాక్షి నెట్‌వర్క్


కోటగిరిలో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి


ఆర్మూర్‌లో.. కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి


సాలూరలో.. కాంగ్రెస్ నేత అల్లె రమేష్


కందకుర్తిలో సామూహిక ప్రార్థనలు


బోధన్‌లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


నందిపేట్‌లో ..


నవీపేటలో..


బాల్కొండలో..


కమ్మర్‌పల్లిలో ..


ముప్కాల్ మండలం రెంజర్లలో..


కోటగిరిలో..


మోర్తాడ్: రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి


బోధన్‌లోని ఈద్గా వద్ద పోలీసు బందోబస్తును పర్యవేక్షిస్తున్న సీపీ సాయి చైతన్య

నల్ల రిబ్బన్‌లతో నిరసన

మోర్తాడ్: రంజాన్ సందర్భంగా సోమవారం ముస్లింలు చేతికి నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలుపుతూ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఏర్గట్ల మండలం నాగేంద్రనగర్‌లో ముస్లింలు వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ బిల్లును రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.


నాగేంద్రనగర్‌లో చేతికి నల్ల రిబ్బన్ ధరించి ప్రార్థనలను నిర్వహిస్తున్న మైనార్టీలు

నిధులు పొందడానికి భీమ్‌గల్‌కు అర్హత


భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయంలో విజయ సంకేతం చూపుతున్న ఉద్యోగులు

మోర్తాడ్: మున్సిపాలిటీలలో లక్ష్యానికి అనుగుణంగా పన్నులను వసూలు చేయడంతో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక సంఘం నిధులు పొందడానికి భీమ్‌గల్ మున్సిపాలిటీ అర్హత సాధించింది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి 76 శాతానికి మించి పన్నులను వసూలు చేయాల్సి ఉంది. ఈ సారి 77 శాతం పన్నులను వసూలు చేశారు. రూ.2.09 కోట్ల ఆస్తిపన్నుల వసూలు లక్ష్యాన్ని నిర్దేశించగా రూ.1.60 కోట్ల పన్నులు వసూలయ్యాయి. మూడు రోజుల కింద 70 శాతం పన్నులు వసూలు కాగా ఈ మూడు రోజుల్లో 7 శాతం పన్నులు వసూలు చేసి అర్హత సాధించారు. ఆస్తి పన్ను బకాయిలపై వడ్డీలో 90 శాతం రాయితీని కల్పించడంతో పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో లక్ష్యాన్ని సాధించారు.

అందరి సహకారంతోనే..

లక్ష్యానికి అనుగుణంగా పన్నుల వసూళ్లకు కృషి చేసిన వార్డు అధికారులు, బిల్ కలెక్టర్, సిబ్బందికి సకాలంలో పన్నులను చెల్లించిన ప్రజలకు కృతజ్ఞతలు. అందరి సహకారంతో భీమ్‌గల్ మున్సిపాలిటీ ఆర్థిక సంఘం నిధులు పొందడానికి అర్హత సాధించింది.
– గోపు గంగాధర్, మున్సిపల్ కమిషనర్, భీమ్‌గల్

కల్లెడి గ్రామాభివృద్ధికి రూ.25 లక్షలు మంజూరు


ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న వినయ్ రెడ్డి

మాక్లూర్: కల్లెడి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.25 లక్షల ప్రొసీడింగ్ కాపీని సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ రెడ్డి, వీడీసీ ప్రతినిధులకు అందజేశారు. ఆలూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కెర విజయ్, కల్లెడి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కొంద్ర శివకృష్ణ, వీడీసీ అధ్యక్షుడు బాల ముత్యం, గంగారెడ్డి పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి వెంకటేశ్వర కాలనీ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీరాం వేణు, ఉపాధ్యక్షుడిగా శ్రీరాం రాజేష్, ప్రధాన కార్యదర్శిగా చొక్క శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా శామంతి నవీన్, కోశాధికారిగా వడ్డాజీ గంగాధర్, సలహాదారులుగా మాలెపు అరుణ్, సహాయ కార్యదర్శిగా పాలాస రవి ఎన్నికయ్యారు.

ముదిరాజ్ సంఘం..



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పడాల నరేష్, కార్యదర్శిగా వంశీఎన్నికయ్యారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన సంఘం అధ్యక్షుడు, ఆర్మూర్ పట్టణ బీజేపీ అధ్యక్షుడు మందుల బాలు ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

కాంగ్రెస్‌ది మోసపూరిత, కక్షసాధింపు పరిపాలన

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి


బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

వేల్పూర్: తెలంగాణాకు శ్రీరామరక్ష కేసీఆర్ అని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేల్పూర్‌లోని ఆయన నివాసంలో బాల్కొండ బీఎస్పీ అభ్యర్థి నర్సయ్య, బాల్కొండ ఇన్‌ఛార్జి శ్రీనివాస్... ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరితో పాటు భీమ్‌గల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ బోర్ల లింగం, మోర్తాడ్ సీనియర్ నాయకుడు రంజిత్, సికింద్రాపూర్ పెద్దమ్మకాడి తండా సర్పంచ్ రమేశ్, ఇతర నాయకులు కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత, కక్షసాధింపు పరిపాలన చేస్తోందన్నారు. ఓట్ల కోసం ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 500 రోజులైనా ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతకు నిదర్శనమని చెప్పారు. రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశారని విమర్శించారు. రైతుబంధు ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. నాట్లు వేసేటప్పుడు కేసీఆర్ రైతుబంధు ఇస్తే, రేవంత్‌రెడ్డి ఓట్లు ఉన్నప్పుడు రైతుబంధు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజల తరపున ప్రశ్నించే వారిని కాంగ్రెస్ పార్టీ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తోందని వ్యాఖ్యానించారు.

30న మహనీయుల జయంత్యోత్సవ సభ


బోధన్‌లో మాట్లాడుతున్న నాయకులు

బోధన్: బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రాం, మహాత్మా జ్యోతిరావు పూలేల జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 30న బోధన్ పట్టణ కేంద్రంలో జయంత్యోత్సవ సభను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ డివిజన్ కన్వీనర్, సీనియర్ న్యాయవాది నీరడి ఈశ్వర్ తెలిపారు. సోమవారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి సభకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కమిటీ డివిజన్ కో–కన్వీనర్ సింగాడే పాండు, నీరడి రవి, దేవేందర్, కోశాధికారి శ్రావణ్ కుమార్, సలహాదారుడు కొంద్ర వెంకటి, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

‘సొసైటీ అభివృద్ధికి సహకరించాలి’


మాట్లాడుతున్న చైర్మన్ అల్లె జనార్దన్

బోధన్: సొసైటీ అభివృద్ధికి సభ్యులు సహకరించాలని సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ అన్నారు. రైతు ఆర్థిక బలోపేతం, శ్రేయస్సే సొసైటీ సేవల సంకల్పమని పేర్కొన్నారు. సోమవారం సాలూర మండల కేంద్రంలోని సొసైటీ మహాజన సభను నిర్వహించారు. సొసైటీ సీఈవో బస్వంత్‌రావు 2024–25 అర్ధ వార్షిక ఆర్థిక నివేదికను, 2023–24 ఆడిట్ నివేదికను సభలో ప్రవేశపెట్టి చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ జనార్దన్ మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి సహకారం అందిస్తున్న స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పలు తీర్మానాలను మహాజన సభ ఆమోదించింది. వైస్ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సంగెపు భూమయ్య, శివాలయం కమిటీ చైర్మన్ లక్ష్మణ్, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్మూర్ మున్సిపల్‌లో రూ.5.40 కోట్లు వసూలు


విక్టరీ సంకేతం చూపుతున్న మున్సిపల్ అధికారులు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపాలిటీలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ.6.46 కోట్ల లక్ష్యానికి రూ.5.40 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేసినట్లు ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు సోమవారం తెలిపారు. అంతేకాకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు పొందడానికి కూడా అర్హత సాధించినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో ఈ వసూళ్లు సాధించినట్లు, ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగించి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇంతకంటే మెరుగ్గా పన్ను వసూళ్లు సాధించాలని కమిషనర్ సూచించారు. ఏప్రిల్‌లో ప్రభుత్వం ప్రకటించే ఎర్లీ బర్డ్ 5 శాతం రాయితీని ఉపయోగించుకొని పట్టణ ప్రజలందరూ తమ ఆస్తి పన్నును ముందుగానే చెల్లించాలని కోరారు.

హెచ్‌సీయూ భూముల అమ్మకాలను నిలిపేయాలి



ఆర్మూర్‌టౌన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాలను అమ్మేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గుచేటని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు అనిల్ కుమార్ విమర్శించారు. ఆర్మూర్ పట్టణంలో ఆయన మాట్లాడుతూ..యూనివర్సిటీ భూముల అమ్మకాలను తక్షణం రద్దు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. పీడీఎస్‌యూ నేతలు మమత, సిద్ధు, సచిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

మక్కకు అందని మద్దతు..!

- ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,225
- కొనుగోలు కేంద్రాలు లేక వ్యాపారులకు అమ్ముకుంటున్న రైతులు
- క్వింటాల్ రూ.2,100కే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు


ముప్కాల్ మండల కేంద్రంలో ఆరబెట్టిన మక్కలు

బాల్కొండ: మక్క పంటకు మద్దతు ధర దక్కడం లేదు. ఈ ఏడాది యాసంగిలో మక్క పంట సాగును రైతులు పెంచారు. జొన్న పంటకు ప్రత్యామ్నాయంగా మక్క పంటను సాగు చేశారు. కాని మక్క రైతులకు మద్దతు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్నారు. మక్క పంటకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2,225 ప్రకటించింది. కాని ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారులు క్వింటాల్‌కు రూ.2,100కు కొనుగోలు చేస్తున్నారు. దీంతో క్వింటాల్‌కు రూ.125 నష్టపోతున్నారు. మక్క పంట కోతలు నెల రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. ప్రారంభం కాగానే కోళ్లకు వైరస్ వ్యాధి సోకుతుందని పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారంటూ వ్యాపారులు మక్కల ధరలను తగ్గించారు. ప్రస్తుతం కోళ్లకు ఎలాంటి వ్యాధులు లేవు. అయినా వ్యాపారులు ధరలు పెంచడం లేదు. పాలకులు స్పందించి మక్క రైతుకు మద్దతు ధర దక్కేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే లాభం చేకూరుతుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రోజు రోజుకు తగ్గిస్తున్నారు



మక్కల ధరను రోజురోజుకు వ్యాపారులు తగ్గిస్తున్నారు. మక్కలను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుందామంటే ఇక్కడ కొనుగోలు కేంద్రాలు లేవు. తప్పని పరిస్థితుల్లో వ్యాపారులకే మక్కలు అమ్ముకోవాల్సి వస్తోంది. క్వింటాల్‌కు రూ.2,100 చెల్లిస్తున్నారు.
– జైపాల్, రైతు, ముప్కాల్

నిరుపయోగంగా నీటి తొట్టెలు..!


ముప్కాల్ మండలం రెంజర్లలోని నీటి తొట్టెలు

- పది అడుగుల దూరంలో వృథాగా ఉన్న బోరుబావి
- పట్టించుకోని అధికార యంత్రాంగం


కేసింగ్ పగలగొట్టి పక్కకు పడేసిన బోరు మోటారు

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో మార్కెట్ స్థలంలో నిర్మించిన నీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని వినియోగంలోకి తీసుకురావడానికి గత బీఆర్ఎస్ పాలక వర్గం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో కూడా పట్టింపు లేదు. పదేళ్ల క్రితం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.లక్షతో నీటి తొట్టెలను నిర్మించారు. నిర్మించిన తరువాత నీటి సరఫరాను మరిచారు. నీటి తొట్టెల్లో నీరు ఉంచితే పశువులతో పా టు, ప్రజల అవసరాలకు కూడా ఉపయోగపడతా యి. నీటి తొట్టెలకు పది అడుగల దూరంలో ఓ బోరు బావి ఉంది. ఆ బోరు బావి కొంతకాలంగా నిరుపయోగంగా ఉంది. ప్రస్తుతం ఆ బోరు బావి కేసింగ్ పైపు లేకుండా పగులగొట్టారు. పక్కనే నిర్మిస్తున్న మార్కెట్ షెడ్డుకు నీరు అవసరం ఉన్నప్పుడు నీటిని పడుతూ మళ్లీ వృథాగా ఉంచుతున్నారు. ఆ బోరుబావి నుంచి పైపు లైన్ వేసి నీటి తొట్టెలను నీటితో నింపితే ఉపయోగకరంగా ఉంటుంది. వెంటనే నీటితొట్టెలను, బోరుబావి పైపులకు నిధులు మంజూరు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకెళ్తా

నీటి తొట్టెలు ఉపయోగంలోకి తీసుకురావడానికి, పైపులైన్ గురించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తాను. నీటితొట్టెల్లో నీటిని నింపటానికి కృషి చేస్తాం. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం. – నరేశ్, పంచాయతీ కార్యదర్శి, రెంజర్ల

సినిమాలు


పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 వీర ధీర శూరన్ పార్ట్-2(తెలుగు)-9.45, 1.05, 7.30, 10.50, కోర్ట్(తెలుగు)-4.25

స్క్రీన్-2 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.25, రాబిన్‌హుడ్(తెలుగు)-1.10, 4.20, 7.30,10.40

స్క్రీన్-3 ఎల్-2 ఎంపురాన్-10.00, 4.20, 10.40, మ్యాడ్ స్క్వేర్-1.35, 7.55

స్క్రీన్-4 రాబిన్‌హుడ్(తెలుగు)-10.00, కోర్ట్-1.10 మ్యాడ్ స్క్వేర్-4.15, 10.35



మాంసం ధరలు(రూ..)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,800	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	83,805		

– నిజామాబాద్ బిజినెస్

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899